## బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమం



అల్వాల్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీనగర్, రామ్‌నగర్, మారుతీనగర్ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అన్నింటిని ప్రజలకు అందజేస్తామని అన్నారు. ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, సూర్యప్రకాష్ రెడ్డి, రాజు, రాజేందర్, సుభాష్, రామకృష్ణ, మాధవి, నిర్మల పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన..



ఓల్డ్ అల్వాల్‌లో మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మల్కాజిగిరి, అక్టోబర్ 30: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఓల్డ్ అల్వాల్‌లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో రోగు లను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. అరుంధతి దవాఖాన ద్వారా ఉచిత వైద్య సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గోపికృష్ణ, సందీప్‌రెడ్డి, నాగు, శ్రీనివాస్, రమేశ్, సులోచన, సరిత, వంశీ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఓటును హక్కుగా వేయాలి..




అవగాహన సమావేశంలో డిగ్రీ కాలేజీ విద్యార్థులు

మల్కాజిగిరి, అక్టోబర్ 30: విద్యార్థులు ఓటును హక్కుగా వేయాలని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ అన్నారు. సోమవారం వాజ్‌పేయినగర్‌లోని డిగ్రీ కాలేజీలో మొదటిసారిగా ఓటు వేయనున్న విద్యార్థులకు జాతీయ సేవా విభాగం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విభాగం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున్, కో ఆర్డినేటర్ రాములు, ఎలక్షన్ రిసోర్స్ పర్సన్ జయంత్, జాతీయ సేవా విభాగం ఆఫీసర్లు డాక్టర్ రమేశ్, డాక్టర్ జగన్, మల్లిక పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నేరేడ్‌మెట్ డివిజన్‌లో జరిగిన పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారాజశేఖర్ రెడ్డి , మహిళలు

# సమస్యల పరిష్కారంలో ముందుంటా..

**మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి .. పలు కాలనీల్లో పాదయాత్ర చేస్తూ, అభివృద్ధి పనులు వివరిస్తూ గెలిపించాలని విజ్ఞప్తి**

మల్కాజిగిరి, అక్టోబర్ 30: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నేరేడ్‌మెట్, వెంకటాపురం, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్‌లలోని బస్తీలు, కాలనీల్లో ఆయన పాదయాత్ర చేశారు. అలాగే పలు కాలనీల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, నల్లా కనెక్షన్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పాదయాత్ర చేస్తుండగా చాలా కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఇప్పుడున్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించానని అన్నారు. ఎన్నికల తర్వాత అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. యువత స్వయం ఉపాధి కోసం చర్యలు తీసుకుంటానని అన్నారు. అరుంధతి దవాఖాన ద్వారా ఉచితంగా వైద్య సేవలు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మీనాఉపేందర్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, అనిల్‌కిశోర్, అమీనుద్దీన్, ఖలీల్ పాల్గొన్నారు.




ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమత రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి, మహిళలు



వెంకటాపురం డివిజన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



యాప్రాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి డివిజన్‌లో జరిగిన సమావేశంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



నేరేడ్‌మెట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## నల్లా కాన్షీరామ్‌కు అభినందన..



ఉప్పల్, అక్టోబర్ 30 : కవి, గాయకుడు జయరాజ్ రాసిన 'శిల నీవే శిల్పం నీవే' పాటను పాడిన నాచారంకు చెందిన నల్లా కాన్షీరామ్‌ను సోమవారం అభినందించారు. ఈ మేరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర సదస్సు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు గాయకులు, కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాట పాడిన కాన్షీరామ్‌ను కవి, గాయకుడు జయరాజ్ అభినందించి, సత్కరించారు.



మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, తదితరులు